www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 9 జూన్ 2024

ఏకలవ్య అకాడమీలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : ఏకలవ్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో శనివారం మాస్టర్లు ఆర్.ఎన్.రెడ్డి ప్రవీణ్, ఉద్దండపు బాలాజీల ఆధ్వ ర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో పదిమంది క్రీడా కారులు ఎల్లో బెల్ట్, ఐదుగురికి గ్రీన్ బెల్టు, ఒక క్రీడాకారిణి రెడ్ బెల్ట్‌లో ఉత్తీర్ణత సాధించినట్లు మాస్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ చెన్నూరు సునీల్ కుమార్, ప్రభుత్వ ఉపాధ్యా యులు ఓబులేసు పాల్గొని మాట్లాడారు. బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ అంటే సామర్థ్య పరీక్ష అని, ఇందులో క్రీడాకారులు తమ సామర్థ్యంతో పాటు ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన వారికి సర్టిఫికెట్లు, బెల్టులు అంద జేస్తామన్నారు. తేక్వాండో సాధనతో ఆత్మ రక్షణ మాత్రమే కాక ఆరోగ్య వంతులుగా ఉంటూ నిత్యం ఆత్మవిశ్వాసంతో మెలగుతారని తెలిపారు. విద్యార్థులు కఠోర సాధన చేసి ఒలంపిక్ స్థాయికి ఎదిగి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని రావాలని సూచించారు. ఉత్తీర్ణత సాధించిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

జిజిహెచ్‌లో గోల..గోల..!

- డిడిపై...సీనియర్ అసిస్టెంట్ తిరుగుబాటు
- ఓ ఆఫీస్ సూపరింటెండెంట్‌పై దాడికి యత్నం
- సూపరింటెండెంట్ పర్యవేక్షణ కొరవడిన ఫలితమే
- పోలీసు రంగ ప్రవేశంతో సద్దుమణిగిన వైనం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి దాడులు.. తిరుగుబాటులతో దద్దరిల్లింది. ఇటీవల ఓ కంపాసినేట్ అపాయింట్‌మెంట్ విషయంలో డిడి వర్సెస్ సీనియర్ అసిస్టెంట్ మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఇది డిడిపై సీనియర్ అసిస్టెంట్ బృందం తిరుగుబాటుకు దారితీసింది. కంపాసినేట్ అపాయింట్‌మెంట్ ఫైలును సకాలంలో ఎందుకు పంపించలేదనే మందలింపు డిప్యూటీ డైరెక్టర్‌కు వ్యతిరేకంగా లేఖ రాయడానికి దారితీసినట్లు సమాచారం. సదరు లేఖపై 12 మంది కార్యాలయ సిబ్బందిలో ఇద్దరు మహిళా ఉద్యోగులు సంతకం చేయలేదనే ఆగ్రహంతో ఓ మహిళా సూపరింటెండెంట్‌పైకి ముగ్గురు సిబ్బంది దాడికి ప్రయత్నించినట్లు తెలిసింది. ఆమె చేసేదేమీ లేక 101కు ఫోన్ చేసి పోలీస్ సహాయన్ని ఆశ్రయించినట్లు సమాచారం. పోలీసు, ఓ మహిళా ఆర్ఎం మధ్యవర్తిత్వంతో ఘర్షణ వాతావరణం సద్దుమణిగినట్లు తెలుస్తోంది. ఘర్షణ వాతావరణానికి గల కారణం 10 రోజుల్లో సీనియర్ అసిస్టెంట్‌కు ఉద్యోగోన్నతి వ్యవహారమేనని తెలుస్తోంది. జిజిహెచ్‌లో ఉన్న ముగ్గురు ఆఫీస్ సూపరింటెండెంట్‌ల్లో ఇద్దరు స్థానికేతరులు. వీరిలో ఒకరిని సరెండర్ చేయాలని కోరడం, అతని స్థానంలో సదరు సీనియర్ అసిస్టెంట్ రావాలనుకోవడం, సహేతుక కారణాలు లేనిదే సరెండర్ చేయడమెలా అని డిప్యూటీ డైరెక్టర్ నిరాకరించడం, స్పౌస్‌ను నిర్ధారించే వ్యవహారంపై సూపరింటెండెంట్ ఎస్ఆర్‌లు పరిశీలన చేయకుండా సంతకం చేయలేదనే ఆక్కసు ఘర్షణ వాతావరణానికి తోడైనట్లు తెలిసింది. సీనియర్ అసిస్టెంట్ బృందం సైతం తమ పట్ల డిప్యూటీ డైరెక్టర్ దురుసుగా వ్యవహరించాడని, స్పౌస్ సంతకం విషయం ఇబ్బంది పెడుతున్నారనే వాదన వినిపిస్తున్నారని ఫిర్యాదు చేశారని డిప్యూటీ సూపరింటెండెంట్ పేర్కొనడం గమనార్హం. ఇలా ఎవరి వాదన వారిది అన్న చందంగా ఉందని చెప్పవచ్చు. కొన్నేళ్లుగా జిజిహెచ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణ కొరవడిన ఫలితమే ఘర్షణ వాతావరణానికి కారణమనే వాదన వినిపిస్తోంది. జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఆనారోగ్య కారణాల పేరుతో చురుకుగా పనిచేయడం లేదనే విమర్శ పెద్దఎత్తున వినిపిస్తోంది.

ఘర్షణ వాతావరణం నిజమే!

జిజిహెచ్‌లో ఘర్షణ వాతావరణం నెలకొన్న మాట నిజమే. డిడి తమ పట్ల దురుసుగా వ్యవహరించారనే పేరుతో సీనియర్ అసిస్టెంట్ బృందం ఫిర్యాదు చేసింది. దీనిపై డిడి, సీనియర్ అసిస్టెంట్ బృందాల్ని పిలిపించి ఇరువురిని మందలించి సర్దుబాటు చేశానని పేర్కొనడం గమనార్హం.

- సురేశ్వరరరెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్, జిజిహెచ్, కడప.

నీరుగారుతున్న 'ఉద్యాన' లక్ష్యం

విస్తరణ పథకం పునరుద్ధరణ అయ్యేనా?

ఐదేళ్లుగా అరకొరగా నిధులు కేటాయింపు

పండ్ల తోటల రైతులు ఎదురుచూపు

ప్రజాశక్తి-సింహాద్రిపురం

పండ్ల తోటల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఉద్యాన విస్తరణ పథకం గత ప్రభుత్వ హయాంలో అరకొరగా నిధులు కేటాయింపుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యాన వన పంటలు విస్తరించాలని లక్ష్యంతో ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఈ పథకానికి నిధులు కేటాయింపు జరగకపోవడంతో లక్ష్యం నీరుగారి పోయింది. గత ఐదేళ్లుగా కేవలం అరకొరగా మాత్రమే నిధులు కేటాయించారు. అర్హత కలిగిన రైతులకు పథకం లభించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఈ పథకం ద్వారా చీనీ, నిమ్మ, జామ, దానిమ్మ, అరటి, బొప్పాయి లాంటి తోటలు సాగు చేసే రైతులకు ప్రోత్సాహంగా సాగు చేసే రైతులకు ఆర్థిక సహాయం అందేది. టమోటా, కలింగర, లాంటి స్వల్పకాలిక పంటలలో మల్చింగ్ సీట్ వేసుకునే రైతులకు సైతం ప్రోత్సాహం లభించేది. మరింత విస్తీర?ంలో పంట సాగుకు ఉపయోగకరంగా ఉండేదని రైతులు చెబుతున్నవారు. గతంలో నూతనంగా చీనీ, నిమ్మ సాగు చేసే రైతులకు రెండు సంవత్సరాలకు కలిపి హెక్టార్‌కు రూ.16,004, అరటికి హెక్టర్‌కు రెండు సంవత్సరాలకు కలిపి రూ.40,700, దానిమ్మకు మూడు సంవత్సరాలకు కలిపి రూ.18 వేలు, బొప్పాయికి రెండు సంవత్సరాలకు రూ.25 వేలు చొప్పున ప్రోత్సాహం కింద రైతులకు ప్రభుత్వం అందించేది. ఈ పథకం నీరుగారిపోవడంతో సాగు చేసే రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ పథకాన్ని తిరిగి పునరుద్ధరణ చేయాలని ఉద్యాన వన తోటల రైతులు కోరుతున్నారు.

విస్తారంగా అరటి సాగు

కొన్ని సంవత్సరాల నుంచి వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి వాణిజ్య పంటలు సాగుచేసిన రైతులు తీవ్ర నష్టాల కారణంగా ఉద్యానవన పంటల వైపు ఆసక్తి చూపుతున్నారు. మండల వ్యాప్తంగా ఈ ఏడాది 450 హెక్టార్లలో అరటి సాగుకు రైతులు శ్రీకారం చుట్టారు. ఇటీవల కాలంలో అరటి మొక్కలు ధరలు పెరగడంతో పాటు పెట్టుబడి వ్యయం గణనీయంగా పెరిగింది.

తెలికి గ్రామంలో సాగుచేసిన అరటి

ఈ తరుణంలో పథకం పునరుద్ధరణ చేపడితే మరింత సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని ఉద్యానవన రైతులు చెబుతున్నారు. అరటి కాయలు విదేశాలకు ఎగుమతి కారణంగా రాష్ట్ర జిడిపి సైతం పెరిగే అవకాశం ఉందని కావున ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుని పథకాన్ని పునరుద్ధరణ చేయాలని రైతులు కోరుతున్నారు.

కొత్తగా సాగు చేసే రైతులకు కాస్త ఊరట

అరటి సాగు చేసే రైతులకు ఈ పథకం కాస్త ఊరటగా ఉంటుంది. ఇటీవల కాలంలో అరటి సాగు పెట్టుబడి వేయడం ఖర్చులు భారీగా పెరిగాయి. కావున ప్రభుత్వాలు తిరిగి ఈ పథకాన్ని పునరుద్ధరణ చేసినట్లయితే కాస్త ఊరటగా ఉంటుంది.

- రవిశంకర్, అరటి రైతు, గురజాల.

చీనీ, అరటి రైతులకు ఎంతో ఉపయోగకరం

నూతనంగా అరటి, చీనీ సాగు చేసే రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉండేది. ఉద్యాన విస్తరణ పథకం కింద పండ్ల తోటల రైతులు ఎంతో లబ్ధి పొందేవారు. ఈ పథకంలో అరకొరగా ఇవ్వడంతో చాలామంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఈ పథకాన్ని పునరుద్ధరణ చేయాలి.

- అనిల్ కుమార్‌రెడ్డి, చీనీ రైతు, బలపనూరు.

గృహ నిర్మాణ సంస్థలో రూ.100 కోట్ల అవినీతి

బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

సమావేశంలో మాట్లాడుతున్న రమేష్ కుమార్, రఘురామ నాయుడు

ప్రజాశక్తి-కడప అర్బన్

కడప జిల్లా ఎన్‌జిఒ కో-ఆపరేటివ్ గృహ నిర్మాణ సంస్థలో రూ.100 కోట్లకు పైగా అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని, దీనికి బాధ్యులైన అధ్యక్షులు ఎల్.కొండారెడ్డి, ప్రభుత్వ సలహాదారుగా ఉన్న చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివారెడ్డిపై విచారణ జరిపి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.రమేష్ కుమార్, కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వి.రఘురామనాయుడు డిమాండ్ చేశారు. శనివారం అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొండారెడ్డి ఎన్నో అవినీతి అక్రమాలు చేశారని తెలిపారు. వీటిపై సభ్యులు, డైరెక్టర్లు, కొన్ని సంఘాల ప్రతినిధులు, ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు 2022, అక్టోబర్ 20న డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీస్ హిందూపురం వారిని విచారణ అధికారిగా నియమించి రిపోర్టు సమర్పిం చాలని ఆదేశించారని పేర్కొన్నారు. విచారణ అధికారి అర్జీలను పరిశీలించి అవినీతి అక్రమాలు జరిగాయని రిపోర్టును రాష్ట్ర కమిషనర్‌కు సమర్పించారని తెలిపారు. కమిషనర్ విచారణకు ఆదేశించారని చెప్పారు. ప్రభుత్వ సలహాదారు చంద్రశేఖర్‌రెడ్డి సహకార శాఖ మంత్రి చేత స్టే ఇప్పించాలని పేర్కొన్నారు. కొండారెడ్డి తమకాల పరిధిలో సుమారు 400 ఇళ్ల స్థలాలను అర్హులైన సభ్యులకు కాకుండా వారికి నచ్చిన వారికి కేటాయించాలని తెలిపారు. ప్రజా ప్రయోజనాల కోసం 1978 నుంచి ఉన్న 41 చదరపు గజాల స్థలంలో అపార్ట్మెంట్ నిర్మించాలని చెప్పారు. అవకతలతో పాటు, నచ్చినవారికి వాటిని కట్ట పెట్టారని పేర్కొన్నారు. సొసైటీ స్థలంలో రోడ్డు వేసే క్రమంలో టెండర్ల ప్రక్రియ కాకుండా కొండారెడ్డి పనులు చేయించి అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. ప్రభుత్వం రికార్డులను స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టి కో-ఆపరేటివ్ అధికారి సుభాషిని, వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివారెడ్డిపై శాఖ పరమైన క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కె.వి.సుబ్బయ్య, బి.వి.చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

ముమ్మరంగా పసుపు సాగు

సీతారామాపురం వద్ద కాడెద్దులతో పసుపు పంట సాగు చేపడుతున్న రైతులు

ప్రజాశక్తి -చాపాడు

వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు భూములు పదును కావడంతో రైతులు పూర్తిగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. పసుపు సాగు ముమ్మరం చేశారు. కుందూ నదీ పరిధిలో రైతులు దుక్కిళ్ళు, వరి నారు సాగుకు ఏర్పాట్లు, కాలువలలో పూడికతీత, నారుమడి కయ్యల ఏర్పాటు వంటి పనులలో పూర్తిగా నిమగ్నమయ్యారు. పంటపొలాలలో రైతులు పసుపు సాగు చేస్తూ కనిపిస్తున్నారు. జిల్లాలో గత వారంలో వర్షాలు పడటం, సాగుకు సమయం ఆసన్నం కావడంతో సాగు చేపడుతున్నారు. కుందూ పరిధిలో వరి పంట సాగు చేసేందుకు రైతులు నిమగ్నమయ్యారు. మండల పరిధిలో గత ఏడాది 250 ఎకరాలలో పసుపు పంట సాగుఅయినది. ఈ ఏడాది సాగు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం విత్తనపు ధర అత్యధికంగా పుట్టి (300) కిలోలు రూ.13 వేల వరకు ధర పలుకుతుంది. ఎకరాకు ఐదు పుట్ల వరకు రైతులు సాగుకు ఉపయోగిస్తున్నారు. విత్తనపు పసుపును గత ఏడాది సాగు చేసిన రైతులు నుండి సేకరిస్తున్నారు. మైదుకూరు మండలం కెసి లింగాయపల్లి బండివారిపల్లి, ఉత్పలవరం, గంజికుంట ప్రాంతాల నుండి కొనుగోలు చేసి తీసుకు వస్తున్నారు .ఎకర సాగుకు కూలీలు, విత్తనం ,కాడెద్దులతో కలిపి రూ.60 వేల వరకు ఖర్చులు అవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. వర్షాలు తక్కువగా పడినప్పటికీ పసుపు సాగుకు అదును దాటుతుందని రైతులు ముమ్మరంగా సాగుచేస్తున్నారు. కెసి కాలువకు సకాలంలో నీరు విడుదల అయితే 18 వేల ఎకరాలలో వరి పంట సాగు జరగవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు. చాపాడు, సీతారామాపురం, అల్లాడుపల్లె, కేతవరం, చియ్యపాడు తదితర గ్రామాలలో పసుపు సాగు చేపడుతున్నారు.

వీరయ్యను పరామర్శిస్తున్న వెంకట్‌రెడ్డి

టిడిపి కార్యకర్తకు పరామర్శ

ప్రజాశక్తి-కాశినాయన

మండల కేంద్రమైన నర్సాపురంలో అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్త వీరయ్యను బద్వేలు నియోజవర్గ టిడిపి నాయకులు కర్నాటి వెంకట్‌రెడ్డి శనివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆక్షాంక్షించారు. అనంతరం మిద్దెల గ్రామంలోని దళితవాడకు చెందిన ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కె.వి. సుబ్బారెడ్డి తెలుగుదేశం నాయకులు శేషారెడ్డి ఉన్నారు.

ప్రశాంతంగా మెలగండి

- ఎస్‌బి డిఎస్‌పి ఎన్.సుధాకర్

ప్రజాశక్తి-కడప అర్బన్

గొడవలు, అల్లర్ల జోలికెళ్లకుండా ప్రశాంతంగా ఉండాలని స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి ఎన్.సుధాకర్ విజ్ఞప్తి చేశారు. శనివారం చిన్నచౌక్ పోలీసు స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఘట్టం పూర్తిగా ముగిసిందని, వాటిని మరచి ఒకరికొకరు సుహృద్భావ వాతావరణంలో జీవించాలని కోరారు. ఘర్షణలు, హింసాత్మక ఘటనల జోళికెళ్లి కేసుల్లో ఇరుక్కుపోవద్దని సూచించారు. ఏవైనా సమస్యలుంటే పోలీసుల ద్వారా చట్టపరిధిలో పరిష్కరించుకోవాలన్నారు. నగరంలో ప్రశాంతత లోపించే విధంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో చిన్న చౌక్ సిఐ నరసింహారెడ్డి, ఎస్ఐలు రవి కుమార్, మహమ్మద్ రఫీ, స్టేషన్ పరిధిలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, మత పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి సుధాకర్

భారీ వర్షాలతో పెన్నా నదికి జలకళ

ప్రజాశక్తి-చెన్నూరు

మూడు రోజులుగా కడప, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో పెన్నా నది ఎగువ ప్రాంతంలో ఉన్న కుందూ నదికి భారీగా వరద నీరు చేరడంతో కుందూ నది నుంచి పెన్నా నదిలోకి వరద నీరు చేరుతోంది. చెన్నూరు వద్ద శనివారం ఉదయం నుంచి భారీగా నీటి ప్రవాహం పెరుగుతున్నది. చెన్నూరు వద్ద కేంద్ర సెంట్రల్ వాటర్ కమిషన్ అదినిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద కెసి కెనాల్ అధికారులు నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తున్నారు. శనివారం సాయంత్రానికి పెన్నా నదిలో 5780 క్యూసెక్కులు నీరు దిగవనున్న సోమశిల ప్రాజెక్టులకి పరుగులు పెడుతున్నది. నంద్యాల జిల్లా నంద్యాల, కోయిలకుంట్ల, బనగానపల్లి, ఆళ్లగడ్డ, కడప జిల్లాలోని జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, దువ్వూరు, రాజుపాలెం ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో వరద నీరంతా కుందునది ద్వారా పెన్నా నదిలోకి చేరుతున్నది. చెన్నూరు వద్ద నేటి ప్రవాహం పెరుగుతున్నది.

చెన్నూరు వద్ద పెన్నానదిలో ప్రవహిస్తున్న వదర నీరు

రామోజీరావు మృతి బాధాకరం

ప్రజాశక్తి-కడప అర్బన్

ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి వార్త దిగ్గ్రారేతికి గురిచేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, నగర కార్యదర్శి ఎ.రామమోహన్ శనివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. రామోజీరావు మృతికి సంతాపం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. తెలుగు జర్నలిజాన్ని మలుపు తిప్పిన ఘనత రామోజీరావదని పేర్కొన్నారు. పత్రికను మారుమూల గ్రామాలకు కూడా చేర్చటం, స్థానిక వార్తలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రత్యేకంగా జిల్లా పేజీలు తీసుకురావటం, ప్రత్యేకంగా తెలుగు భాష అభివృద్ధికి మీడియాను ఉపయోగించటం వంటి అనేక అంశాలు తెలుగు జర్నలిస్ట్ చరిత్రలో కలికితురాయిగా మిగిలిపోతాయని తెలిపారు. **కడప ఎమ్మెల్యే మాధవి నివాళి :** హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో రామోజీరావు పార్థివదేహానికి టిడిపి కడప ఎమ్మెల్యే మాధవి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీరావు మృతి బాధాకరమని పేర్కొన్నారు. **యుటిఎఫ్ నివాళి :** రామోజీరావు మరణం జర్నలిజానికి తీరని లోటని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజ, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు అన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.జాబిర్, కడప జిల్లా ట్రెజరర్ నరసింహారావు పాల్గొన్నారు. **కడప అర్బన్ :** రామోజీరావు మృతి బాధాకరమని టిడిపి మైనార్టీ నాయకులు అమీర్‌బాబు, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, తెలుగు యువత మాజీ అధ్యక్షులు మేకల వెంకటేశ్ యాదవ్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర అలీ, కడప జిల్లా మహిళ అధికార ప్రతినిధి స్వర్ణలత పేర్కొన్నారు. **సిపిబ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో** రామోజీరావు సంస్మరణసభ నిర్వహించారు. కార్యక్రమంలో వైవీయూ పాలకమండలి సభ్యులు మల్లికార్జునరెడ్డి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకటమరణ, సిబ్బంది సి.నీల కంఠేశ్వర్, పి.శ్రీనివాసులు, పాఠకులు రంగ, నాగేంద్ర, శ్రీనివాసులు, అమృత్, ప్రదీప్, శేషాద్రినాథ్, జనార్ధన, శ్రీను, సంతోష్ నివాళులర్పించారు. **హరిటవర్స్‌లో** రామోజీరావు చిత్రపటానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ నివాళులర్పించారు. కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు నాగరాజు, దండు రవి, దండు శివయ్య, గంధం ప్రసాద్, మురికినాటి రామాంజనేయులు, దండు అనిల్, బాలకృష్ణ, పీరయ్య, నాయ కులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అక్షర బలానికి సంకేతంగా రామోజీరావు నిలుస్తారని, ఆయన మరణం బాధాకరమని సామాజిక కార్యకర్త ఎ.రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దశాబ్దాల పాటు పత్రికా రంగంలో జయప్రదంగా నిలబడడం ఆయన సామర్థ్యానికి నిదర్శ నమని తెలిపారు. **బద్వేలు:** రామోజీరావు మృతి బాధాకరమని సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కె.శీను అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం బద్వేల్ పట్టణ నాయకులు ముడియం చిన్ని, పి.కొండయ్య, కె.శివకుమార్, మోక్షమ్మ, కైరుని బి.రామలక్ష్మమ్మ, బాలమ్మ, ఫాతిమా, షేక్ ఫాతిమా, ఆంజనేయులు, ఓబుల్‌రెడ్డి, యువరాజ్, ఇమ్మానేలు, సుబ్బరాయుడు పాల్గొన్నారు. **కడప :** పత్రికా రంగంలో అక్షర శిల్పి, వాణిజ్య రంగంలో అజయ మానంగా తన జీవితాన్ని చరితార్థం చేసుకున్న రామోజీరావు భారత దేశ చరిత్రలో చిరస్మరణీయ స్థానం అలంకరించారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీఖాన్ కొనియాడారు. రామోజీరావు మృతి పట్ల ఆయన విచారం చేశారు. **జమ్మలమడుగు రూరల్ :** రామో జీరావు మృతి బాధాకరమని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకు మార్ ప్రకటనలో పేర్కొన్నారు. రామోజీరావు మృతికి వారు తీవ్ర సంతా పం ప్రకటించారు. **నేటి తరానికి స్ఫూర్తిదాత :** రామోజీరావు నేటి తరానికి స్ఫూర్తిదాతని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. **ఎర్రగుంట్ల :** రామోజీరావు మృతికి స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జమ్మలమడుగు కో-ఆర్డినేటర్ దేరంగుల జగదీష్ సంతాపం తెలిపారు. రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మల్లు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి పాలక మండలి సభ్యులు రాజీనామా

ప్రజాశక్తి-రాయచోటి : పట్టణంలోని వెలసిన శ్రీ వీరభద్రస్వామి దేవస్థానమునకు సంబంధించిన ఆలయ పాలకమండలి సభ్యులు రాజీనామా చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ కార్య నిర్వహణ అధికారి పివి రమణారెడ్డి శనివారం తెలిపారు. పొలంరెడ్డి విజయ చైర్మెన్, రత్నశేఖర్‌రెడ్డి-మెంబర్, అర్.నరసింహులు-మెంబర్, బి.విజయ భాస్కర్-మెంబర్,విజయ-మెంబర్, లక్ష్మి-మెంబర్, భారతమ్మ-మెంబర్, నాగభూషణం మెంబెర్, కే.సురేష్ కుమార్-మెంబర్ తొమ్మిది మంది ధర్మకర్తల మండలి సభ్యులు వీరి పదవులకు రాజీనామ చేశారు. రాజీనామా విషయాన్ని దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్‌కు నివేదిక పంపినట్లు తెలిపారు.

నైరాశ్యం

ప్రజా'దృష్టి'

సార్వత్రిక ఎన్నిక వైసిపిలో నైరాశ్యాన్ని నింపింది. సంక్షేమాన్ని నమ్ముకుని పార్టీని గాలికి వదిలేసిన ఫలితం వైసిపికి చేదుఅనుభవాల్ని మిగిల్చింది. పార్టీని, ప్రభుత్వాన్ని వొలపటి...దాపటి ఎద్దుల చందంగా సమన్వయంగా నడిపించడంలో వైఫల్యమే ఓటమికి ప్రధాన కారణమని చెప్పవచ్చు. వైఎస్ జగన్ నెలనెలా సంక్షేమ క్యాలెండర్ ప్రకారం డిబిటి, నాన్ డిబిటి పద్ధతుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసిన సంగతి తెలిసిందే. సంక్షే మాన్ని నమ్ముకుని పార్టీ కేడర్‌ను విస్మరించిన ఫలితమే ఘోర ఓట మికి దారి తీసింది. అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులకు పనులు కేటాయింపులు చేయకపోవడం, అత్తెసరు బిల్లుల్ని సైతం సకాలంలో చెల్లించకపోవడంతో భూకబ్జాలకు భారీ ఎత్తున తెర తీశారు. బద్వేల్‌లో తహశీల్దార్ సీళ్లతో సహా డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని పలువురిపై ఆర్డీఓ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఇంతలోనే అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే భూముల్నే కబ్జా చేయడం, ఓ ప్రముఖ పారిశ్రామికవేత్త స్థలాన్ని సైతం కబ్జా చేయడానికి ప్రయత్నించడం, ఆయన తీవ్ర స్వరంతో హెచ్చరించడం, వదిలిపెట్టడం వరకు సాగిపోయింది. చివరికి కడప నగర సమీపంలోని స్మశానాల్ని సైతం ఆక్రమించుకుని హౌసింగ్ లేఅవుట్ వెంచర్లు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారడం తెలిసిందే. ఇసుక అక్రమ రవాణాకు అంతు లేకుండాపోయింది. అన్నమయ్య జిల్లాలో అన్నమయ్య, పింఛా రిజర్వాయర్లు కొట్టుకుపోవడానికి అధి కార పార్టీకి చెందిన ఇసుకా సురులే కారణం కావడం గమనార్హం. దీనిపై విధులు నిర్వహించడానికి వెళ్లిన పాత్రికేయులపై కేసులు నమోదు చేయించడం వరకు హద్దు లేకుండా చెలరేగిపోవడం పరా కాష్టకు చేరుకుంది. ప్రపంచంలోనే ఎక్కడా లభించని అరుదైన ఎర్ర చందనం స్మగ్లింగ్ హద్దు లేకుండా చెలరేగిపోవడం చర్చనీయాం శంగా మారింది. మూడేళ్ల కిందటి స్థానిక సంస్థల ఎన్నికల్లో మాట వినని ప్రతిపక్ష అభ్యర్థులను ఎర్రచందనం దుంగల పేరుతో తప్పుడు కేసులు పెడతామనే బెదిరింపులకు పాల్పడి ఏకగ్రీవాలు చేసుకోవడం దారుణం. ఇటువంటి అవాంఛనీయ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల్లో నెలకొన్న ఆగ్రహావేశాలు వైసిపి అహంకారానికి గట్టిగా బుద్ధి చెప్పాయనే విశ్లేషణలు వినిపిస్తుండడం గమనార్హం. కడప, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థులు వైసిపికి చెందిన సిట్టింగ్ ఎంపీలు అత్తెసరు మెజార్టీలతో గెలుపొందడం స్వల్ప ఉపశమనాన్ని కలిగించింది. కడప పార్లమెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిలకు పెద్ద ఎత్తున క్రాస్‌ఓటింగ్ నడిచింది. గుడ్డి తప్పి కన్ను లొట్ట బొయిన చందంగా గెలుపొందడం పలువురి దృష్టిని విశేషంగా ఆకర్షిం చింది. అసెంబ్లీ స్థానాల విషయానికి వస్తే పులివెందుల, బద్వేల్, రాజంపేట, తంబళ్లపల్లి మినహా మిగిలిన తొమ్మిది అసెంబ్లీ స్థానాల్ని ప్రతిపక్ష టిడిపి ఎగరేసుకునిపోయింది. పులివెందుల మెజార్టీ మినహాయిస్తే మిగిలినవన్నీ అత్తెసరు మెజార్టీలే కావడం గమనార్హం. ఇప్పటికైనా వైసిపి నాయకత్వం పార్టీ నేతలను క్రమశిక్షణలో పెట్టి అదుపులో ఉంచితేనే ప్రజాభిమానానికి పాత్రులవుతారని చెప్ప వచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఈ ఏడాదైనా రైతన్నకు కలిసొచ్చేనా..!

ఖరీఫ్ పంటలపై ఆశలు పెట్టుకున్న అన్నదాతలు - సాగుకు పొలాలు, విత్తనాల తయారీలో బిజీ

సాగుకు సిద్ధమైన పొలాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ తమను గట్టెక్కిస్తుందని రైతన్నలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పంట సాగు విస్తీర్ణం భారీగా తగ్గింది. పంట సాగు చేసిన తర్వాత వర్షాలు రాకపోవడంతో ఖరీఫ్ పంటలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాదైనా ఖరీఫ్ సాగు ఆశాజనకంగా ఉంటుందని, అదనంగా పంటల సాగు చేసేందుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. వానకాలానికి నాంది పలికే మృగశిర కార్తె ప్రారంభం కావడంతోనే వర్షాలు కురుస్తుండడంతో నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారు. కావలసిన ఎరువులు, విత్తనాలు సిద్ధం చేసుకుంటున్నారు. ఖరీఫ్ సాగులో నియోజకవర్గంలో అధికంగా పత్తి, వేరుశనగ పంటలను సాగుచేస్తారు. వేముల, వేంపల్లి, పులివెందుల మండలాల్లో అధికంగా పత్తి సాగవుతుంది. లింగాల, తొండూరు, చక్రాయపేట మండలాల్లో వేరుశనగ పంట అధికంగా సాగు చేస్తారు. సింహాద్రిపురం మండలంలో మాత్రం రబీ పంట అయినా బుడ్డశనగ సాగుకు ఇష్టపడతారు. మే నెలలో కురిసిన వర్షాలకు, బోరు బావుల కింద వేముల, వేంపల్లి మండలాల్లో పత్తిని సాగు చేశారు. ఖరీఫ్ సీజన్‌లో వర్షాధార భూముల్లో వేరుశనగ సాగుకు రైతులు సన్నద్ధమయ్యారు. ఇటీవల కొన్ని గ్రామాల్లో భారీ వర్షాలు కురిశాయి. సేద్యం పనులను రైతులు ముమ్మరం చేశారు. మరోవైపు వ్యవసాయశాఖ ద్వారా రాయితీపై విత్తన కాయలు ఇంకా పూర్తిస్థాయిలో సరఫరా కాలేదు. కొన్ని మండలాలకే చేరాయి. మునుపటి కంటే ధరలు అమాంతం పెంచడంతో అన్నదాతల నెత్తిన భారం పడుతోంది. ఈసారైనా విత్తన విపత్తు తప్పుతుందా.. మునుపటిలా కష్టాలు వెంటాడతాయా అని రైతుల్లో ఆందోళన నెలకొంది.

కొన్ని మండలాలకే పరిమితమా..?

జిల్లాలో ఖరీఫ్‌లో వేరుశనగ పంట సాధారణ విస్తీర్ణం 5,941 హెక్టార్లు. వ్యవసాయశాఖ ద్వారా 5,849 క్వింటాళ్ల విత్తన కాయలను 40 శాతం రాయితీలో పంపిణీ చేశారు. జిల్లాలో కేవలం 11 మండలాల్లోనే పంపిణీ చేశారు అదీ కూడా పూర్తిస్థాయిలో కాకుండా కొంతవరకే కేటాయించారు. ప్రొద్దుటూరుకు 70 క్వింటాళ్లు, ముద్దనూరు 80, కొండాపురం 100, వేంపల్లె 100, పులివెందుల 200, వీరపునాయునిపల్లె 250, సింహాద్రిపురం 299, లింగాల 400, తొండూరు 550, వేముల 800, చక్రాయపేట మండలానికి 1,500 క్వింటాళ్లు చొప్పున పంపిణీ చేశారని సమాచారం. మిగతా మండలాలకు ఒక్క గింజ కూడా కేటాయించలేదు. వ్యవసాయ బోర్ల ఆధారంగా చాలామంది సాగు చేయాలని ఆసక్తి చూపుతున్నారు. వ్యవసాయశాఖ మాత్రం విత్తన కేటాయింపు 11 మండలాలకు పరిమితం చేయడంపై విమర్శలొస్తున్నాయి. అన్ని మండలాలకు విత్తనాలను సరఫరా చేయడానికి విత్తన కాయల సేకరణ, సరఫరా బాధ్యతలను ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధికి సంస్థకు అప్పగించారు. ఖరీఫ్ సీజన్ సాగు దగ్గర పడుతున్న సమయంలో ప్రభుత్వం మారుతుండడంతో కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తర్వాతే రైతులకు విత్తనాలను అన్ని మండలాలకు కేటాయించే అవకాశం ఉంది. అంతవరకు రైతులు రాయితీ వితనాలపై ఆశతో ఎదురుచూడాల్సిందే. వేరుశనగ పంట ఈనెల 20 నుంచి సాగు చేసేందుకు అనుకూలం కాబట్టి అవసరమైన రైతులు ప్రయివేట్ వ్యాపారుల వద్దకు పరుగులు తీస్తున్నారు. కొనుగోలు చేసిన రైతులు విత్తన తయారీలో నిమగ్నమయ్యారు. ఎరువుల కొరత లేకపోయినా ధరలు ఆశాజనకంగా ఉండడంతో పంట సాగు చేయడానికి రైతులు అప్పులు చేయాల్సి వస్తోందని రైతులు పేర్కొంటున్నారు.

విత్తనాలను సిద్ధం చేసుకుంటున్న రైతు

మాట్లాడుతున్న సిఐ నారాయణ యాదవ్

చిన్న సమస్యలకు గొడవ పడకండి : సిఐ

ప్రజాశక్తి - సింహాద్రిపురం

గ్రామాల్లో ప్రజలు చిన్నచిన్న సమస్యలకు గొడవపడి కేసులు, కోర్టులంటూ తిరగడం వద్దని సీఐ నారాయణ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక పోలీస స్టేషన్లో శనివారం ఆయన పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా సమస్య ఉంటే పోలీస్ స్టేషన్‌కు వచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ అనిల్‌కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మాట్లాడుతున్న సిఐ సురేష్‌రెడ్డి

సామాజిక మాధ్యమాల వేదికగా తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ సురేష్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాజకీయ వ్యక్తుల విగ్రహాలు, ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్తులు ధ్వంసం చేసే వారిని ఎట్టి పరిస్థితిలో వదిలేది లేదన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించినా లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా ఉపేక్షించబోమన్నారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజల సొత్తు కాబట్టి వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికీ ఉందన్నారు. సామాజిక మాధ్యమాలు లేదా వాట్సాప్‌లో ఎలాంటి విద్వేషాలు, రెచ్చగొట్టే సందేశాలు, ఫోటోలు పోస్ట్ చేస్తే ఆ గ్రూప్ అడ్మిన్ పూర్తి భాధ్యత వహించాలన్నారు. పట్టణంలో శాంతి, భద్రతలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సిఐ కోరారు.

ముద్దనూరు : రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకరిపైఒకరు దాడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ దస్తగిరి హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్లో శనివారం సిఐ ఆధ్వర్యంలో ఎస్ఐ మైనుద్దీన్ పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. కేసులు నమోదు చేస్తామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ మస్తాన్

మైదుకూరు : ఎన్నికల అనంతరం గ్రామాల్లో ప్రజలు ఎలాంటి గొడవలకు పాల్పడొద్దని మైదుకూరు పట్టణ సిఐ ఏపీ మస్తాన్ కోరారు. మండల పరిధిలోని వనిపెంట గ్రామంలో శనివారం ఆయన పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం వ్యక్తిగత, పార్టీ పరమైన గొడవలు చేసుకోకూడదన్నారు. శాంతిభద్రతలు నెలకొల్పేలా చూడాలని, ఏ గ్రామంలో కూడా ఎలాంటి అఘాయిత్యాలు చేసుకోరాదని గ్రామస్తులకు సూచించారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రయివేట్ ఆస్తులు ధ్వంసమయ్యేలా చేయకుండా చూసుకోవలసిన బాధ్యత గ్రామస్తులపై ఉందని వివరించారు. పీస్ కమిటీ సభ్యులకు సిఐ పలు సూచనలు ఇచ్చారు.

అనుభవజ్ఞుడిని కోశాధికారిగా నియమించాలి

ప్రజాశక్తి-కలకడ

అకౌంట్స్‌లలో అనుభవం ఉన్న వ్యక్తిని మండలాల్లో కోశాధికారులుగా నియమించాలని అధిష్టానం తెలిపినట్లు మండల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు గంగాధర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 సంవత్సరం మానవతా నూతన కమిటీల ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మానవతా కన్వీనర్లకు తెలిపారు. మానవతా కమిటీ ల ఏర్పాటు చేసి జూన్ నెలాఖరులోపు ప్రమాణ స్వీకారం చేయాలని అన్నారు. నూతన కమిటీల ఎంపికలో సేవాభావం ఉన్న స్త్రీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

తమ ఫౌండేషన్ ద్వారా నిర్విరామంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తగాది రాజశేఖర్ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థమైన సేవే లక్ష్యంగా ఫౌండేషన్ స్థాపించామని చెప్పారు. శనివారం బెంగళూరు నగరం సమీపంలోని హొసకోట వద్ద గల ఎంఎన్‌వి ఫౌండేషన్‌లో సుమారు 70 మంది వృద్ధులు, చిన్నారులకు దుప్పట్లు అందించామని చెప్పారు.సేవా కార్యక్రమాల్లో సంస్థ సభ్యుల సహకారం మరువలేనిదన్నారు.అటు ఎపి ఇటు కర్ణాటకలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

మండలాభివృద్ధికి కృషి చేస్తాం : టిడిపి

ప్రజాశక్తి - చాపాడు

మండలాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఖాదర్‌పల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ప్రసాద్ ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్ విజయం సాధించినందుకు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుట్టా సుధాకర్ యాదవ్‌ను అన్ని వర్గాల ప్రజలు ఆదరించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి బాటలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి డి.గురివిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ నాయబ్ రసూల్, టిడిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సుదర్శన్, రామాంజనేయులు, రామ్మోహన్, లక్ష్మీనారాయణ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసలు సూత్రధారులను శిక్షించాలి

ప్రజాశక్తి - చాపాడు

పి.మునిశేఖర్‌రెడ్డి

బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండి వాసుదేవరెడ్డిపై గత అయిదేళ్లల్లో మద్యం కొనుగోళ్లపై జరిగిన అక్రమాలపై సిఐడి కేసు నమోదు చేసినదని, కానీ ఈ కేసులో అసలు సూత్రధారులైన మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని శిక్షించాలని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ మద్యం తయారీ, కొనుగోళ్లు, సరఫరా, విక్రయాలు అన్నిం టిని అధికారం అడ్డు పెట్టుకొని రూ.20వేల కోట్ల ప్రభుత్వ సొమ్మును కాజేశారని ఆరోపించారు. వేల మంది నాసిరకం మద్యం తాగి మరణించారని గుర్తు చేశారు. వీరిపైన ఆధారపడిన కుటుంబాలు రోడ్డుపాలయ్యాయని తెలిపారు. గత అయిదేళ్లల్లో రూ.1,24,000 కోట్ల మద్యాన్ని అమ్మి గత ప్రభుత్వం భారీ దోపిడీకి పాల్పడిందన్నారు. ఈ కుంబ కోణంపై సిబిఐ విచారణ చేసి ప్రభుత్వ సొమ్మును, పేద ప్రజల ప్రాణాలు పోవ డానికి కారణమైన ప్రభుత్వాధికారులను శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

నిత్యాన్నదానానికి రూ.3 లక్షలు విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట

విరాళం ఇచ్చిన సురేష్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులు

రాయలసీమలో ప్రఖ్యాతి చెందిన గండి క్షేత్ర శాశ్వత నిత్యాన్నదాన పథకానికి బెంగళూరు వాస్తవ్యులు సదిపిరాళ్ల సురేష్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి మాధవీలత, కుమార్తె మానసిరెడ్డి రూ.3,00,116 విరాళం అంద జేశారు. ఆ మేరకు వారు బెంగ ళూరు నుండి చక్రాయపేట ఎపి జిబిలో ఉన్న దేవస్థానం బ్యాంకు ఖాతాకు జమ చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. దేవస్థాన ఖాతాకు విరాళాలు జమ చేసే భక్తులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇంట్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఇంటిలోని ఎలక్ట్రానిక్ వస్తువులు ఖాళీ బూడిదయ్యాయి. ఈ సంఘటన శనివారం మదనపల్లె పట్టణంలో జరిగింది. అగ్ని మాపక అధికారి శివప్ప తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె పట్టణం ప్రశాంత్‌నగర్ రెండవ క్రాస్‌లో నివాసం ఉంటున్న ప్రమీల ఇంటిలో ఉదయం ఉన్నట్లుండి మంటలు చెలరేగాయని చెప్పారు. ఇంట్లో నిద్రిస్తున్న ప్రమీల కుటుంబీకులు గట్టిగా కేకలు వేస్తూ బయటికి పరుగులు పెట్టారని అన్నారు. అప్రమత్తమైన స్థానికులు వెంటనే అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందివ్వడంతో ఫైర్ ఇంజన్ తీసుకొని వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నట్లు తెలిపారు. ఎగసిపడుతున్న మంటలను అదుపు చేసి పూర్తిగా అదుపు చేశామని అన్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.లక్ష విలువచేసే ఫ్రిడ్జ్, వంట సామగ్రి, ఇతర వస్తువులు కాలిపోయాయని అన్నారు. ఈ మేరకు అగ్ని ప్రమాదాలనుంచి ఎలా బయటపడాలని అక్కడి స్థానికులకు అధికారి శివప్ప తెలిపారు.

కడప-బెంగళూరు రైలు మార్గం పూర్తి చేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

కడప-బెంగళూరు నూతన బ్రాడ్‌గేజ్ రైలు మార్గాన్ని పూర్తి చేయాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి కోరారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం 2008లో కడప-రాయచోటి-బెంగళూరు కొత్త బ్రాడ్‌గేజ్ రైలు మార్గాన్ని మంజూరు చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం ఖర్చు భరించే షరతులతో మంజూరైనట్లు చెప్పారు. 2010లో కేంద్ర మంత్రి మునియప్ప శంకుస్థాపన చేశారని చెప్పారు. కడప నుంచి పెండ్లిమర్రి వరకు 21.80 కిలోమీటర్ల మేరకు రైల్వేలైన్ పూర్తయిందన్నారు. రూ.351 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.132 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయన రాష్ట్ర వాటా నిధులను విడుదల చేయలేదన్నారు. ఈ కారణంతో కడప-బెంగళూరు రైలు మార్గం పనులు నిలిచిపోయాయని తెలిపారు. దీనికి తోడు రైలు మార్గాన్ని రద్దు చేయాలని 2021 జూన్ 17న జగన్ మోహన్‌రెడ్డి రైల్వే శాఖకు లేఖ రాశారని విమర్శించారు. ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయన్నారు. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే తన వాటా కింద విడుదల చేయాల్సిన నిధులను విడుదల చేసి రైల్వే పనులను తిరిగి ప్రారంభించాలని తులసిరెడ్డి కోరారు. ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీ రావు మృతి బాధాకరమని తులసిరెడ్డి పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు.. భవితకు పునాదులు

తల్లిదండ్రులకు కరపత్రాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా పిల్లల భవితకు పునాదులు ఏర్పడతాయని ఎంపీపీఎస్ (మెయిన్ స్కూల్) ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు లేకుండా ఆంగ్ల, తెలుగు మాధ్యమాల్లో విద్యాబోధన నిర్వహిస్తున్నారని తెలిపారు. స్థానిక నగర పంచాయితీలో పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించాలని తల్లితండ్రులను కోరుతూ ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. అర్హత, అనుభవం, అంకితభావం గల ఉపాధ్యాయులచే బోధిస్తారన్నారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒతిళ్లకు గురికాకుండా ఆట, పాటల ద్వారా బోధిస్తారని తెలిపారు. ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం పథకం ఇలా పలు రకాల సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటాయని తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమణారెడ్డి, సర్వేశ్వరి, సుధారాణి పాల్గొన్నారు.

ముర్రుపాలే బిడ్డకు మొదటి టీకా : డాక్టర్ ఓబులేసు

ప్రజాశక్తి - చాపాడు

టీకా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్, సిబ్బంది

చిన్నారులకు టీకాలే శ్రీరామరక్ష అని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు పేర్కొన్నారు. నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని యన్.అనంతపురం అంగన్వాడీ కేంద్రంలో శనివారం చేపట్టిన సాధారణ టీకాల కార్యక్రమ తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి శనివారం సచివాలయం, అంగన్వాడీ కేంద్రాలో, ప్రతి బుధవారం తమ గ్రామాలకు వైద్య సిబ్బంది వచ్చినప్పుడు తప్పనిసరిగా పిల్లలకు టీకాలు వేయించాలని సూచించారు. ముర్రు పాలు బిడ్డకు మొదటి టీకాగా ఆయన పేర్కొన్నారు. ముర్రుపాలు ఎంతో శ్రేష్ఠమన్నారు. బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాదన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రు పాలు తాగించాలన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు టీకా తప్పనిసరిగా వేయాలని వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ సుకన్య, సూపర్‌వైజర్స్ బాబురెడ్డి, సరస్వతి, ఎఎన్ఎం సుజాత, అంగన్వాడీ కార్యకర్త నిర్మల, ఆశా కార్యకర్త కె.జయమ్మ పాల్గొన్నారు.

నేడు వేసవి ముగింపు కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలోని శిల్పారామంలో వేసవి ముగింపు కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు స్థానిక యువరాజా డాన్స్ స్కూల్, మాస్టర్ యువకిషోర్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు నిర్వహిస్తామన్నారు. పులివెందుల పట్టణ ప్రజలు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నకిలీ విత్తనాలపై చర్యలు తీసుకోవాలి

- ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం డిమాండ్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రైతులను నట్టేట ముంచుతున్న నకిలీ విత్తనాల వ్యాపారుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (యంపిజె) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల ఖరీఫ్ సాగుకు రైతులు సిద్ధమవుతున్నారని తెలిపారు. నకలీ విత్తనాల వల్ల పంట నాశనమై రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నకలీ విత్తనాలు, పురుగుమందులతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని మోసం చేయడం అధికమైందన్నారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి చేతికి పంట రాకపోగా పెట్టుబడులు రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల రాకతో ఖరీఫ్‌లో రైతులు పంటలు వేసేందుకు సిద్ధమవుతున్న వేళ మార్కెట్‌లో నకిలీ విత్తనాలు రావడం ఎక్కువయ్యాయన్నారు. కొన్నింటిని అధికారులు పట్టుకుంటున్నప్పటికీ కొంత మంది వ్యాపారస్తులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్ముతున్నారన్నారు. వ్యవసాయ అధికారులు ముందు జాగ్రత్తగా నకిలీ విత్తనాలు వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాపారస్తుల అంగళ్లను అధికారులు పర్మిషన్‌ను రద్దు చేసి కఠినంగా వ్యవహరించాలని సలీం డిమాండ్ చేశారు.

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA.

O.S.No. 403/2023

2. Gajjala Rama Subbamma, W/o Gajjala Malleswara Reddy, age 57 Years, House wife, resident of D.No.1/15, Busireddypalli Village, CK Dinne Mandal, Kadapa District-516003, Mob: 9701997852. Aadhar: 3972 9740 5236. email: kvijay1121@gmail.com. **...Plaintiff**

Vs

1. Majjari Lakshmi Devi @ Yellamma, W/o Majjari Harikrishna, Hindu, aged 54 years, House wife, resident of D.No.41/131-24, Bharathi Bar Street, Shankarapuram, Kadapa City, Presently residing at D.No.6/131-BUpstairs, Shankarapuram, Kadapa City-516002, YSR District, Mob: 8179887611, 9182538383. Aadhar No.2756 3270 7491. **...Defendant**

సమను - నోటీసులు

పై దావా యందు పై దావా దారు ప్రతివాదియైన మీ మీద పై దావాను పై తెలిపిన కోర్టు నందు దాఖలు చేయడమైనది. మీ హాజరు కొరకు సమన్లు, నోటీసులు పంపగా వాటిని మీరు తీసుకొననందున మీరు పై కోర్టులో 18.06.2024 తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెల్పుకోవలెను. లేనియెడల పరోక్షముగ తీర్మానించబడును.

//By Court Order//
A.SEETHA RAM
Advocate,
Kadapa.

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA.

I.A.No. 320/2023
O.S.No. 387/2023

1. Siddamreddy Nagi Reddy @ Siddamreddy, S/o. S.Pedda Subba Reddy @ Subba Reddy, Hindu, age 53 years, Private teacher, resident of D.No.41/1058, Shankarapuram, Kadapa City-516002, YSR District, Mob:9701997852.
2. Gajjala Rama Subbamma, W/o Gajjala Malleswara Reddy, age 57 Years, House wife, resident of D.No.1/15, Busireddypalli Village, CK Dinne Mandal, Kadapa District-516003, Mob: 9701997852.
3. Thummala Malla Reddy, S/o T.Nageswara Reddy, Hindu, age 25 years, Occupation: Software Engineer, resident of Marellamadaka Village, Chakrayapeta Mandal, Kadapa District. Mob: 9701997852. **...Petitioners/Plaintiffs**

Vs

1. Majjari Lakshmi Devi @ Yellamma, W/o Majjari Harikrishna, Hindu, aged 54 years, House wife, resident of Palempalli Village, Kadapa City limits, resident of D.No.6/31-B (Upstairs), D.No.41/131-24(Municipal Door No), Shankarapuram Post, Chinnachowk area, Kadapa City, Kadapa District-516002.
2. Veeramreddy Bhargava Reddy, S/o Veeramreddy Chinna Subba Reddy, Hindu, aged 29 years, Software Engineer, residing at D.No.3/28, K.Narasannapalli Village, Papasahebpeta, C.K. Dinne, Mandal, YSR Kadapa District, Aadhar: 7069 2858 3579. **...Respondents/Defendants**

సమను - నోటీసులు

పై కేసులో మొదటి ప్రతివాదియైన మీ మీద పై దావాదారులు I.A.No.320/2023లో ఇంజక్షన్ కోరుతూ మీకు సమన్లు, నోటీసులు పంపగా తీసుకొననందున మీరు పై కోర్టులో 18-06-2024 తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెల్పుకోవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

//By Court Order//
A.SEETHA RAM
Advocate,
Kadapa.

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA.

O.S.No. 387/2023

1. Siddamreddy Nagi Reddy @ Siddamreddy, S/o. S.Pedda Subba Reddy @ Subba Reddy, Hindu, age 53 years, Private teacher, resident of D.No.41/1058, Shankarapuram, Kadapa City-516002, YSR District, Mob:9701997852.
2. Gajjala Rama Subbamma, W/o Gajjala Malleswara Reddy, age 57 Years, House wife, resident of D.No.1/15, Busireddypalli Village, CK Dinne Mandal, Kadapa District-516003, Mob: 9701997852.
3. Thummala Malla Reddy, S/o T.Nageswara Reddy, Hindu, age 25 years, Occupation: Software Engineer, resident of Marellamadaka Village, Chakrayapeta Mandal, Kadapa District. Mob: 9701997852. **...Plaintiffs**

Vs

1. Majjari Lakshmi Devi @ Yellamma, W/o Majjari Harikrishna, Hindu, aged 54 years, House wife, resident of Palempalli Village, Kadapa City limits, resident of D.No.6/31-B (Upstairs), D.No.41/131-24(Municipal Door No), Shankarapuram Post, Chinnachowk area, Kadapa City, Kadapa District-516002.
2. Veeramreddy Bhargava Reddy, S/o Veeramreddy Chinna Subba Reddy, Hindu, aged 29 years, Software Engineer, residing at D.No.3/28, K.Narasannapalli Village, Papasahebpeta, C.K. Dinne, Mandal, YSR Kadapa District, Aadhar: 7069 2858 3579. **...Defendants**

సమను - నోటీసులు

పై కోర్టు నందు అనగా 3rd Additional Junior Civil Judge Court Kadapa లో పై వాదులు మీ మీద పై దావా వేసి సమన్లు, నోటీసులు పంపగా మీలో మొదటి ప్రతివాది వాటిని తీసుకొననందున మీరు పై కోర్టులో 18.06.2024 తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెల్పుకోవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

//By Court Order//
A.SEETHA RAM
Advocate,
Kadapa.